GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

టి- మీడియా న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ
GST IN - 36FDKPS 1308PZX
అన్ని పార్టీలు వారికి రాజకీయ ఉపన్యాస పాయింట్స్
- ప్రత్యేక (డిజిటల్, ప్రింట్) సంచికలు
- సోషల్ మీడియా సర్వీసెస్
- పత్రికలకు వార్తలు, స్టోరీలు
- అన్నిరకాల యాడ్స్ డిజైనింగ్
tmedia.net.in, epaper.tmedia.net.in, News Agency & Media Consultancy, Youtube Channel, Facebook, Instagram, Twitter
ప్రెస్‌మీట్ ఏర్పాటు, ప్రెస్‌నోట్లు తయారీ, ప్రత్యేక దిన పత్రిక డిజిటల్ ఎడిషన్‌లు కోసం
దేశంలో ఎక్కడి వారు అయిన సంప్రదించండి :
8919710365 కు కాల్ చేయండి

సంపుటి : 7 | సంచిక : 7 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శుక్రవారం 06-09-2024 | పేజీలు : 3

## 200 ఎకరాలలో...

# ఏఐ సిటీ

### గ్లోబల్ సమ్మిట్ లో రేవంత్ వెల్లడి

### దేశానికే మార్గదర్శకంగా ఫోర్త్ సిటీ నిర్మాణం



**టి మీడియా, సెప్టెంబర్ 5, హైదరాబాద్ :**
ఎన్నికల ముందు డిక్లరేషన్ లో చెప్పినట్టే ఏఐ కి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో రెండు రోజుల పాటు జరిగే ఏఐ గ్లోబల్ సమ్మిట్ ను రేవంత్‌రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తో కలిసి ప్రారంభించారు. కాగా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అందరికీ అందుబాటులోకి రావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ సదస్సును నిర్వహిస్తోంది. ప్రపంచం నలుమూలల నుండి వచ్చిన రెండు వేల మందికి పైగా కృత్రిమ మేధస్సు రంగంలో ప్రముఖులు, వివిధ సంస్థల ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొన్నారు. ప్రారంభ సందర్భంగా ఏఐ రోడ్ మ్యాప్ ను ముఖ్యమంత్రి విడుదల చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, ఐటీ రంగంలో ప్రపంచంలోని ప్రతి ఒక్కరి దృష్టిని ఆకర్షించేందుకు అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లో నిర్మించనున్న నాలుగో నగరంలో 200 ఎకరాల విస్తీర్ణంలో ప్రతిష్టాత్మకంగా ఏఐ సిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. రైల్ ఇంజిన్, ఫోటో కెమెరా మొదలు కొని ఇప్పుడు ఏఐ కి వచ్చామన్నారు.
క్రమంగా టెక్నాలజీ పెరుగుతోందన్నారు.



### అందరికీ అవకాశాలు..

ఎన్నికల ముందు డిక్లరేషన్ లో చెప్పినట్టే ఏఐ కి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ఇతర పరిజ్ఞానం కి చెందిన వారికి అవకాశాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి అందరికి అవకాశం ఇస్తున్నామని తెలిపారు. సాంకేతికత, ఆవిష్కరణ లేకుండా సమాజంలో ఏ మార్పు జరగదన్నారు. మొదటి రైలు, ఇంజిన్ ఆవిష్కరణ తరువాత ప్రపంచం పూర్తిగా మారిందన్నారు. విమానం ఆవిష్కరణతో ప్రపంచ స్వరూపమే మారిపోయిందన్నారు. ఇదే క్రమంలో కరెంటు, బల్బు, టీవీ, కెమెరా, కంప్యూటర్ - ఇవన్నీ ప్రపంచ గతిని మార్చడంలో కీలక పాత్ర పోషించాయన్నారు. టెలివిజన్, కంప్యూటర్లు, ఇంటర్నెట్, మొబైల్ ఫోన్ చూడటం మన తరం చేసుకున్న అదృష్టం అన్నారు. ఇవాళ ప్రపంచ సాంకేతికరంగంలో వచ్చిన అత్యుత్తమ ఆవిష్కరణ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అన్నారు.కొత్త టెక్నాలజీ వచ్చినప్పుడల్లా కొంత భయం నెలకొంటుందని తెలిపారు. అది మన జీవితాన్ని ఎలా మెరుగుపరుస్తుంది.. అదే సమయంలో ఉద్యోగాలు పోతాయా భయం ఉండటం సహజం అన్నారు రేవంత్. దేశ చరిత్రను పరిశీలిస్తే.. గతంలో వచ్చిన పారిశ్రామిక విప్లవాన్ని సరిగ్గా అనుసరించలేకపోయామని తెలిపారు. భారతదేశ భవిష్యత్తు గురించి మనం ఆలోచిస్తే.. హైదరాబాద్ సిటీలా మరీ సిటీ పరిశ్రమల ఏర్పాటుకు సంపూర్ణంగా సిద్ధంగా లేదన్నారు.

### మా చిత్తశుద్ధిని శంకిచవద్దు..

ఇందుకు సంబంధించిన సవాళ్ళను స్వీకరించడమే కాదు భవిష్యత్తును సృష్టిస్తామన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై తమ చిత్తశుద్ధిని శంకించాల్సిన అవసరం లేదన్నారు. ఇప్పటికే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోసం చాలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ రంగంలో మన భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలనుకుంటున్నామన్నారు. తెలంగాణ మిషన్, భాగస్వామ్యంతో తెలంగాణలో ఫ్రేమ్‌వర్క్‌ను అమలు చేయడంలో తమకు సహకరిస్తాయన్నారు ముఖ్యమంత్రి. ఇండస్ట్రీ నిపుణులతో కలిసి ఆవిష్కరణలను ప్రభుత్వం ముందుకు తీసుకెళుతుందన్నారు. హైదరాబాద్ ను ఏఐ హబ్ గా తీర్చిదిద్దబోతున్నామనేందుకు ఈ సదస్సు నిదర్శనం అన్నారు. సిటీ ఆఫ్ ది ఫ్యూచర్‌కి మీ అందరికి స్వాగతం అన్నారు. మనమందరం కలిసి ఫ్యూచర్ సిటీని ఒక గొప్ప ఏఐ హబ్ గా తీర్చిదిద్దే సంకల్పంతో మీరంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## ఏజెన్సీలో...

# టెన్షన్..టెన్షన్



- ఇంటర్నెట్ సేవలు బంద్
- రంగంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్
- మీడియాపై ఆంక్షలు

**టీ మీడీయా, సెప్టెంబర్ 5, ఆదిలాబాద్ బ్యూరో :**
ఆసిఫాబాద్ కొమరం భీం జిల్లా జైనూరులో ఇరు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలు, విధ్వంసకాండ నేపథ్యంలో ఉత్కంఠ నెలకొంది. ఓ మహిళపై లైంగిక దాడి, హతాయత్నానికి నిరసనగా జైనుర్ బంద్ ఉద్రిక్తలకు దారి తీసింది. ఈ ఘటనలో 70 కి పైగా దుకాణాలు, రెండు కార్లు, రెండు ఆటోలు, 8 మోటర్ బైకులు కాలి బూడిదయ్యాయి. పలు దుకాణాలకు నిప్పు పెట్టడంతో గురువారం వరకు మంటలు ఎగిసి పడుతూనే ఉన్నాయి. అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు. భారీగా ఆస్తి నష్టం సంభవించింది.

### ఇంటర్నెట్ సేవలు బంద్

ఆసిఫాబాద్ జిల్లాలో జరుగుతున్న పరిణామాలు వక్రీకరించి సోషల్ మీడియాలో ట్రోల్ అయ్యే అవకాశం ఉందని ముందు జాగ్రత్త చర్యగా ఇంటర్నెట్ సేవలను పోలీసులు బంద్ చేశారు. బిఎస్ఎన్ఎల్ బ్రాడ్ బా%శ%డ్ తోపాటు అన్ని ప్రైవేటు కంపెనీలకు చెందిన నెట్ సేవలు నిలిచిపోయాయి.

### అడిషనల్ డీజీ మహేష్ భగవత్ తిష్ఠ

అడిషనల్ డీజీ (లా అండ్ ఆర్డర్) మహేష్ భగవత్ జైనూరులో గురువారం తిష్ఠ వేసి శాంతిభద్రతలను అదుపు లోకి తీసుకురావడానికి పర్యవేక్షిస్తున్నారు. కరీంనగర్ రేంజ్ డీఐజీ చంద్రశేఖర్, నలుగురు ఎస్పీలు, ఎనిమిది మంది డిఎస్పీలు, ఇద్దరు సీపీలు బందోబస్తు పర్యవేక్షిస్తున్నారు. ఆసిఫాబాద్, ఆదిలాబాద్, నిర్మల్ , మంచిర్యాల జిల్లాలకు చెందిన 1200 మంది పోలీసులు పహారా కాస్తున్నారు. హస్నాపూర్, నార్నూర్, జంగావ్, సిర్పూర్ యు, నాలుగు కూడళ్ల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు

### శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఎవరినైనా ఉపేక్షించేది లేదని పోలీసులు స్పష్టం చేశారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టులో బాధితురాలికి సత్వర న్యాయం చేసే విధంగా తమ వంతు కృషి చేస్తామని రామగుండం సీపీ శ్రీనివాస్ తెలిపారు. ఉట్నూర్, జై నూర్, సిరిపూర్ యూ, కెరమెరి, ఆస్వాబాద్ నార్నూర్, గాదిగూడ మండలాలు భయం గుప్పెట్లో ఉన్నాయి. మహిళా పోలీసులతో కూడిన రాపిడ్ యాక్షన్ బలగాలు జైనూర్ ఏజెన్సీలో బందోబస్తు నిర్వహిస్తున్నాయి.

### ఇద్దరు ఎమ్మెల్యేల హౌస్ అరెస్ట్..

జై నూర్ మండల కేంద్రానికి వెళ్లేందుకు ప్రయత్నించిన ఆదిలాబాద్ బీజేపీ ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, సిర్పూర్ టి ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు లను ముందస్తుగా పోలీసులు గృహనిర్బంధంలో ఉంచారు. వీహెచ్పి బీజేవైఎం నాయకులను అదిలాబాదులో ముందు జాగ్రత్తగా అరెస్ట్ చేశారు.

**రెచ్చగొట్టే ప్రకటనలు చేయొద్దు**

ప్రతి ఒక్కరూ సంయమనం పాటించాలని, రెచ్చగొట్టే ప్రకటనలు చేయవద్దని ఆదిలాబాద్ ఎస్పీ గౌస్ ఆలం విజ్ఞప్తి చేశారు. మీడియాకు ఆంక్షలు విధించడం, ఇంటర్నెట్ సేవలు నిలిపివేయడంతో ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఇబ్బందులు పడాల్సి వచ్చింది.

# భారత్‌లో పెట్టుబడులే లక్ష్యం

### ప్రధాని మోదీతో సింగపూర్ వ్యాపారవేత్తల భేటీ




**టీ మీడీయా, సెప్టెంబర్ 5,ఢిల్లీ:**
ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రెండు రోజుల సింగపూర్ పర్యటనలో ఉన్నారు. బుధవారం సింగపూర్ చేరుకున్న ఆయనకు అఖండ స్వాగతం లభించగా, గురువారం సింగపూర్ పార్లమెంట్‌లో కూడా ఘనస్వాగతం లభించింది. అంతకుముందు ప్రధాని మోదీ బ్రూనైలో పర్యటించారు. ఇక, రెండో రోజు సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్‌తో ప్రధాని మోదీ ప్రతినిధుల స్థాయి చర్చలు జరిపారు. ఈ సందర్భంగా విదేశాంగ మంత్రి జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, ఇతర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు.ఆ తర్వాత సింగపూర్ పార్లమెంట్‌కు చేరుకున్న ప్రధాని మోదీ అక్కడ సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్, ఇతర ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సమయంలో, సెమీకండక్టర్లకు సంబంధించిన ప్రధాన ఒప్పందంతో సహా రెండు దేశాల మధ్య అనేక ముఖ్యమైన ఒప్పందాలు జరిగాయి. డిజిటల్ టెక్నాలజీ, హెల్త్, ఎడ్యుకేషన్, స్కిల్ డెవలప్‌మెంట్ రంగాల్లో భారత్, సింగపూర్ మధ్య ఒప్పందాలు కూడా కుదిరాయి. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ, లారెన్స్ వాంగ్ నాయకత్వంలో సింగపూర్ మరింత వేగంగా పురోగమిస్తుందని కొనియాడారు. సింగపూర్ ఒక దేశం మాత్రమే కాదు, అభివృద్ధి చెందుతున్న ప్రతి దేశానికి సింగపూర్ స్ఫూర్తి. భారతదేశంలో కూడా అనేక సింగపూర్‌లను సృష్టించాలనుకుంటున్నామన్నారు ప్రధాని మోదీ. ఈ దిశలో రెండు దేశాలు కలిసి పని చేస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు.భారతదేశం-సింగపూర్ ద్వైపాక్షిక సంబంధాల 60వ వార్షికోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ఈ పర్యటన జరుగుతోంది, ఇది రెండు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులను మరింత బలోపేతం చేయడానికి ఉద్దేశించింది. ఈ పర్యటనలో ప్రధాని మోదీ సింగపూర్‌లోని వ్యాపారవేత్తలు, పెద్ద కంపెనీల సీఈవోలతో సమావేశమయ్యారు. దక్షిణ చైనా సముద్రం, మయన్మార్ వంటి ప్రాంతీయ అంశాలపై చర్చించారు. సింగపూర్ దేశాలలో భారతదేశం అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. ప్రపంచంలో భారతదేశం ఆరవ అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. సింగపూర్ భారతదేశానికి ఎఫ్‌డిఐకి ప్రధాన వనరుగా ఉంది. సెమీకండక్టర్ రంగంలో 20 సంవత్సరాల కంటే ఎక్కువ అనుభవం ఉంది. భారతదేశంలో పెట్టుబడులు పెట్టేందుకు తమ నిబద్ధతను తెలియజేసేందుకు అనేక ప్రముఖ సింగపూర్ కంపెనీలకు చెందిన టాప్ సీఈవోలు ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో బ్లాక్‌స్టోన్ సింగపూర్, టెమాసెక్ హోల్డింగ్స్, సెంబ్‌కార్ప్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, క్యాపిటా ల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్, టెలిమీడియా గ్లోబల్ డేటా సెంటర్స్, సింగపూర్ ఎయిర్‌లైన్స్ మరియు ఇతర ప్రముఖ కంపెనీలకు చెందిన నాయకులు ఉన్నారు. చర్చల సందర్భంగా, తమ ఆర్థిక సహకారాన్ని పెంపొందించడానికి, భారతదేశంలోని విభిన్న రంగాలలో పెట్టుబడులు పెట్టడానికి తమ నిబద్ధతను స్పష్టం చేశారు. ప్రముఖ పెట్టుబడి గమ్యస్థానంగా భారతదేశంను ఎంచుకుంటున్నట్లు అయా సంస్థల ప్రతినిధులు తెలిపారు. ద్వైపాక్షిక వాణిజ్యం, ఆర్థిక వృద్ధిని పెంచడానికి చేపట్టిన వ్యూహాత్మక కార్యక్రమాలపై చర్చించారు. ఈ హై-ప్రొఫైల్ సింగపూర్ సంస్థల నిబద్ధత భారతదేశ ఆర్థిక వృద్ధికి గణనీయంగా దోహదపడుతుందని భావిస్తున్నారు. పెట్టుబడి రంగాలలో మౌలిక సదుపాయాలు, రియల్ ఎస్టేట్ నుండి డేటా సెంటర్లు, విమానయానం వరకు అనేక రకాల రంగాల ప్రతినిధులతో ప్రధాని మోదీ చర్చలు జరిపారు.

## టీడీపీ ఎమ్మెల్యే కోనేటి

# ఆదిమూలం సస్పెన్షన్

### వీడియోలను బహిర్గతం చేసిన బాధితురాలు

**టీ మీడీయా, సెప్టెంబర్ 5, అమరావతి :**
మహిళపై లైంగిక వేధింపులకు పాల్పడ్డ సత్యవేడు టీడీపీ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పై టీడీపీ అధిష్టానం వేటు వేసింది. అతడిని సస్పెన్షన్‌చేసినట్టు ప్రకటించింది. లైంగిక వేధింపుల ఆరోపణల దరిమిలా అధిష్టానం ఈ నిర్ణయం తీసుకుంది. గురువారం హైదరాబాద్‌లో బాధితురాలు మీడియా సమావేశంలో సత్యవేడు ఎమ్మెల్యేపై లైంగిక వేధింపులపై పాల్పడ్డాడని ఆరోపణలు చేసిన దరిమిలా వెంటనే



స్పందించిన టీడీపీ అధిష్టానం కొన్ని గంటల్లోనే ఆయనపై యాక్షన్ తీసుకున్నట్లు ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా

మిగతా 3లో..

# ఖాకీలను కలవరపెడుతున్న ఘటనలు..

## 15రోజుల్లో ఐదుగురిపై వేటు..!

**టి మీడియా, సెప్టెంబర్ 5,జోగులాంబ గద్వాల్:**

వరుస ఘటనలు ఆ జిల్లాలో పోలీసులను కలవరపెడుతున్నాయి. కేవలం 15రోజుల వ్యవధిలోనే ఐదుగురు సిబ్బందిపై చర్యలు తీసుకోవడం సంచలనంగా మారింది. ఇల్లీగల్ వ్యవహారాలు, రాజకీయ జోక్యానికి ఖాకీలు బలవుతున్నారు. దీంతో ఆ జిల్లాలో పోలీసులకు ఎప్పుడూ ఏ ఉపద్రవం ముంచుకోస్తుందోనని ఆందోళన చెందుతున్నారు. మరోవైపు ఖాకీల లీలలపై జిల్లా ప్రజల్లో తీవ్ర చర్చలు నడుస్తున్నాయి. ఉమ్మడి పాలమూరు జిల్లాలో జోగులాంబ గద్వాల్ జిల్లా పోలీసుల వ్యవహారం సంచలనంగా మారింది. ఎప్పుడూ ఎదో అంశంలో కీలకంగా వ్యవహరిస్తూ వార్తల్లోకి ఎక్కుతున్నారు. ఇటీవలే పోలీస్ ఉన్నతాధికారుల చర్యలు గద్వాల్ ఖాకీల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తున్నాయి. అయితే అనవసర రాజకీయ వ్యవహారాలు, ఇల్లీగల్ దందాల్లో జోక్యం చేసుకుంటుడంతో విచారణలు అనంతరం చర్యలు తప్పడం లేదు.

**పేకాటలో ఖాకీల చేతివాటం ఆరోపణలు..**

జిల్లాలోని ఉండవల్లి సమీపంలో పేకాట స్థావరంపై దాడిచేసిన పోలీసులు చేతివాటం ప్రదర్శించారు. స్వాధీనం చేసుకున్న నగదులో కొంత మాత్రమే చూపించారని ఆరోపణలు వినిపించాయి. పేకాట స్థావరంపై దాడి అనంతరం నగదుతోపాటు బంగారు ఆభరణాలు




లాక్కున్నారని ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందాయి. దీంతో రహస్యంగా అంతర్గత విచారణ చేసిన అనంతరం గత నెల 21వ తేదీన వారిపై చర్యలు తీసుకున్నారు. స్పెషల్ బ్రాంచ్ సీఐ జములప్ప, ఎస్సైలు విక్రం, శ్రీనివాసులు విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించారని పేర్కొన్నారు. దీంతో సీఐ జములప్ప మల్టీజోన్ 2 కు, ఎస్సై విక్రంను మహబూబ్ నగర్ ఎస్పీకి, శ్రీనివాసులను జోగులాంబగద్వాల్ జిల్లా ఎస్పీకి రిపోర్ట్ చేయాలని అదేశాలు జారీ చేశారు.

**రాజకీయ రచ్చకు సీఐ, ఇల్లీగల్ ఆరోపణలకు ఎస్సై..**

ఇక గద్వాల్ సీఐ భీమ్ కుమార్ రాజకీయ రచ్చకు బలయ్యాడు. గత నెల 18వ తేదీన మంత్రి జూపల్లి కృష్ణారావును అడ్డుకున్న ఘటనలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని సీఐ భీం కుమార్ ను మల్టీజోన్ 2 వీఆర్ కు అటాచ్ చేశారు ఐజీ సత్యనారాయణ. అయితే వాస్తవానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, నియోజకవర్గ ఇంఛార్జ్ సరితా తిరుపతయ్య వర్గ పోరుకు సీఐ బలయ్యాడని టాక్ నడుస్తోంది. జూపల్లి పర్యటనలో భాగంగా జరిగిన ఓ ఘటనలో ఎమ్మెల్యే బండ్ల బావమరిది మోహన్ రెడ్డిపై సీఐ భీమ్ కుమార్ కేసు నమోదు చేశాడని ప్రచారం సాగింది. దీంతో ఎమ్మెల్యే ఫిర్యాదు మేరకే సీఐపై చర్యలు తీసుకున్నారని పొలిటికల్ గా హాట్ టాపిక్ గా మారింది.ఇక మరో ఎస్సై నాగరాజుపై ఇల్లీగల్ ఎఫైర్ ఆరోపణలు ఇటివలే జిల్లాలో సంచలనం రేపాయి. అలంపూర్ పీఎస్ లో ఎస్సై నాగరాజు స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా పనిచేస్తున్నారు. తన భార్యతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని కర్నూల్ లో పనిచేసే ఓ కానిస్టేబుల్ జోగులాంబ గద్వాల్ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్సై నాగరాజు వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది. ఈ యవ్వారంపై స్పందించిన ఉన్నతాధికారులు ఆయనను మహబూబ్ నగర్ వీఆర్ కు బదిలీ చేశారు.జోగులాంబ గద్వాల్ జిల్లాలో పోలీసుల వరుస వ్యవహారాలు ఉమ్మడి జిల్లాలోనే సంచలనంగా మారాయి. కొద్దిరోజుల్లోనే ఐదుగురు ఖాకీలపై చర్యలు మొత్తం డిపార్ట్‌మెంట్ నే షేక్ చేస్తున్నాయి.





# భద్రాద్రి జిల్లాలో ఎన్‌కౌంటర్..

- ఆరుగురు మావోయిస్టులు మృతి

**టి మీడియా, సెప్టెంబర్ 5 భద్రాద్రి కొత్తగూడెం:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. గ్రేహౌండ్స్ బలగాలు, లచ్చన్న దళానికి మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందారు. కొత్తగూడెం, ములుగు జిల్లాల సరిహద్దుల్లోని గుండాల, కరకగూడెం మడలాల పరిధిలో ఉన్న అటవీ ప్రాంతంలో గ్రేహౌండ్స్ బలగాలు మావోయిస్టుల కోసం గాలింపు చేపట్టాయి. ఈ క్రమంలో పోలీసులకు ఎదురుపడిన మావోయిస్టులు.. కాల్పులు జరిపారు. దీంతో ప్రతిగా భద్రతా బలగాలు జరిపిన కాల్పుల్లో ఆరుగురు మావోయిస్టుల మరణించారు. మృతుల్లో లచ్చన్న కూడా ఉన్నట్లు తెలుస్తున్నది.కాగా, గతకొంత కాలంగా గుండాల, కరకగూడెం అటవీ ప్రాంతంలో మణుగూరు ఏరియా కమిటీ కార్యకలాపాలు కొనసాగిస్తున్నది. లచ్చన్న నాయకత్వంలో ఛత్తీస్‌గఢ్ నుంచి వచ్చి ఈ ప్రాతంలో సంచరిస్తున్నది. ఈ క్రమంలో పోలీసులు అటవీ ప్రాంతాన్ని జల్లడపడుతున్నారు. ఎదురుకాల్పుల్లో గ్రేహౌండ్స్ కానిస్టేబుల్‌కు తీవ్రగాయాలైనట్లు అధికారులు తెలిపారు. ఆ ప్రాంతంలో ఆపరేషన్ ఇంకా కొనసాగుతున్నదని వెల్లడించారు. ఘటనా స్థలంలో 2 ఏకే 47 తుపాకులు, 2 ఎస్ఎల్ఆర్‌లను స్వాధీనం చేసుకున్నారు.

# సంత స్థలం పరిశీలించిన అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు

**టీ మీడీయా, సెప్టెంబర్ 5, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా పెబ్బేరు సంత స్థలం కాపాడడానికి అందరూ రాజకీయాలకు అతీతంగా ఏకమై ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అవసరమైతే మూడునాళ్ళ ముచ్చటైన మీ, మీ పదవులకు రాజీనామాలు చేయాలని చైర్మన్, వైస్ చైర్మన్ , కౌన్సిలర్లు అందరికీ పిలుపు ఇచ్చిన ఐక్యవేదిక. నిజానిజాలను ప్రజలకు అర్థం చేయించాలనే ఉద్దేశంతో పెబ్బేరు పట్టణానికి వచ్చి సంతస్థలం పరిశీలించి దాని పూర్వాపరాలు అన్ని కూడా ప్రజలకు నాయకులకు వివరిస్తున్న ఐక్యవేదిక.వేలమంది జీవనాధారం, లక్షల మంది వ్యాపారం చేసుకునే పెబ్బేరు సంతను ప్రజలకు అంకితం చేయడానికి జిల్లా కలెక్టర్ , ఎమ్మెల్యే, ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్ , మాజీలు అందరూ ఏకమై యజమానులతో మాట్లాడి ప్రజలకు చెందేలా చేయాలని అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేస్తుంది. ఈ మధ్యన దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు జడ్జిలు ఇచ్చిన పిలుపు మేరకు చట్టాలతో చేయలేనివి సయోధ్యతో చేయొచ్చు అని పిలుపునిచ్చారు. అలాగే ఎక్కడో భూత్పూర్ దగ్గర ఉన్న కర్వేన ప్రాజెక్టు లో పొలం పోయిందని వనపర్తి కలెక్టర్ ఆఫీస్ సమీపంలో అతి విలువైన 24 ఎకరాలు రామారావు అనే వ్యక్తికి కట్టబెట్టారు. మరి వేల కుటుంబాలు ఈ సంత స్థలం పై ఆధారపడి జీవిస్తూ ఉన్నారు. వారికి సంత స్థలం ఇవ్వడానికి ఏమి చేయాలి? ఆలోచించాలని, దానిపై రాద్ధాంతం చేయకుండా అవతలి వారితో హైకోర్టు తీర్పు ద్వారా వారి సూచన మేరకు మాట్లాడి రాజీ మార్గంలో సాధించాలని మాత్రమే మేము వేడుకుంటున్నాం అన్నారు.అంతిమంగా సంతస్థలాన్ని ప్రజలకు, సంత వ్యాపారస్తులకు స్వంతం చేయాలని డిమాండ్ చేస్తున్నాం. దీనిపై ఇప్పటి వరకు స్పందించని అధికారులకు ప్రజాప్రతినిధులకు హెచ్చరికలు చేస్తున్నాం. దీనిపై పెబ్బేరు కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు ముందుకు వస్తే నేను ఆమరణ నిరాహారదీక్షకు వారితో పాటు సిద్ధమవుతానని సతీష్ యాదవ్ పిలుపుఇచ్చారు.అక్కడి నుండి వెళ్లి మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సతీష్ యాదవ్, బిఎస్పి నాయకులు, టిడిపి, కాంగ్రెస్ , టిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్రసభ్యులుగా పిడుగు కృష్ణ ముదిరాజ్

**టీ మీడియా,సెప్టెంబర్ 5,గోదావరిఖని :**



భారతీయ జనతా పార్టీ, ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పిడుగు కృష్ణ ముదిరాజ్ ని నియమించారు.ఈ సందర్బంగా కృష్ణ మాట్లాడతూ...పెద్దపల్లి జిల్లాలో ఓబీసీ కులాల వారు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను తెలుసుకొని వాటిని కేంద్ర ప్రభుత్వం వద్దకు తీసుకెళ్లి వారి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని అలాగే ప్రభుత్వ పరంగా ఓబీసీ,కులాల వారికి రావలసినటువంటి అన్ని పథకాలు అమలయ్యే విధంగా ప్రయత్నం చేస్తానని.ఓబీసీ లకు చెందాల్సిన రిజర్వేషన్ 42 శాతం రిజర్వేషన్ సాధన కోసం భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తాం అని తెలియజేస్తున్నాను. నన్ను నా పనితనాన్ని గుర్తించి నియమించిన ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గాంధమల్ల ఆనంద్ గౌడ్,నా నియమకానికి సహకరించిన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్,బిజెపి ఎస్సీ మోర్చ జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్,బిజెపి జిల్లా అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి,బీజేపీ రామగుండం అసెంబ్లీ కాంటెస్ట్ కాండేట్ రామగుండం నియోజకవర్గం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి పోషం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేరుగు హనుమంతు గౌడ్, బల్మూరి వనిత అమరేందర్ రావు,ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసీపేట శివాజీ,రైల్వే బోర్డు నెంబర్ క్యాతం వెంకటరమణ,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గాండ్ల ధర్మపురి,బిజెపి రాష్ట్ర నాయకులు ముక్కిరి రాజు, ఎస్సీ మోర్చా మంచిర్యాల జిల్లా ప్రభారి జక్కుల నరహరి,సెన్సార్ బోర్డు నెంబర్ మాతంగి రేణుక, మండల అధ్యక్షులకు బిజెపి మాజీ కౌన్సిలర్, బిజెపి సీనియర్ నాయకులు,నాకు సహకరించిన మిత్రులు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకుసన్మానం

**టీ మీడియా, సెప్టెంబర్ 5, వనపర్తి బ్యూరో :**



ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు,అరుంధతి దుర్గాప్రసాద్ లను సన్మానించిన పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో తోమాలపల్లి కృపాకర్ రెడ్డి, రాంపూర్ సహదేవుడు,ఈశ్వర్ రెడ్డి, నరేందర్,రాజు నాయక్, మిద్దె శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## లోపపోషణకు గురి కాకుండా శ్రద్ధ చూపాలి

- ఐసీడీఎస్ సీడిపివో మణెమ్మ

**టీ మీడియా,సెప్టెంబర్ 5,కోరుట్ల :**




పిల్లలు లోపపోషణకు గురి కాకుండా ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఐసీడీఎస్ సీడిపివో మణెమ్మ,సూపర్ వైజర్ ప్రేమలతలు అన్నారు.గురువారం కోరుట్ల పట్టణంలోని గోవిందగిరి నగర్ అంగన్వాడీ కేంద్రం పరిధిలో పోషణ మాసం సందర్భాన్ని పురస్కరించుకుని ఐసీడీఎస్ సీడిపివో సూపర్ వైజర్ లు బరువు తక్కువ పిల్లల తల్లులకు (ఎస్ఏఎం, ఎంఏఎం) గురించి గృహ సందర్శన ద్వారా కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పిల్లలు లోపపోషణకు గురి కాకుండా వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ప్రతి నెల బరువు అంగనివాడి కేంద్రంలో తెలుసుకొని సూచనలు,సలహాలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు లక్ష్మి,సుజాత పాల్గొన్నారు.

## గిరిజన పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం

**టీ మీడియా, సెప్టెంబర్ 05, మహానంది:**



మహానంది గ్రామంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఎం పి హెచ్ ఈ ఓ హుస్సేన్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వార్షకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, ముందస్తుగా మెడికల్ క్యాంపులను చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం ఈ వైద్య శిబిరంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ అంబమ్మ, ఏఎన్ఎం హేమలత, ఏం ఎల్ హెచ్ పి సునీత, ఆశ వర్కర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తక్కువ ఖర్చుతో నాణ్యమైన దిగుబడులు

**టీ మీడియా, సెప్టెంబర్ 5, మహానంది:**




పొలంబడి ద్వారా తక్కువ ఖర్చుతో నాణ్యమైన దిగుబడులని నంద్యాల ఏడిఏ సరళమ్మ అన్నారు. గురువారం మహానంది మండలం నంది పల్లె గ్రామంలో మేలైన సాగు యాజమాన్య పద్ధతులపై పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా వనరుల కేంద్రం ఏడిఏ సరళమ్మ మాట్లాడుతూ.. పొలంబడి ద్వారా తక్కువ ఖర్చుతో నాణ్యమైన దిగుబడులు పొందవచ్చునని, అలాగే పంటలో ఏదైనా సమస్య వచ్చినప్పుడు నిర్ణయం తీసుకునే సామర్థ్యాన్ని, పొలంబడి ద్వారా పొందవచ్చునని రైతులకు తెలియజేశారు. పొలంబడి లో భాగంగా రైతులను చిన్నచిన్న గ్రూపులుగా విభజించి, పంట పర్యావరణ పరిసరాల విశ్లేషణ కార్యక్రమాన్ని చేయడం జరిగిందని తెలిపారు.వరిలో సాగు యాజమాన్య పద్ధతులపై రైతులకు వివరించారు. మండల వ్యవసాయ అధికారి బి. నాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ.. వరి పంటలో మిత్ర పురుగులు వాటి ఉపయోగం గురించి రైతులతో చర్చించారు. రైతులు పంటను గమనించి, విశ్లేషించి చర్చించిన తర్వాత మాత్రమే ఒక నిర్ణయం తీసుకోవాలని తెలిపారు.ప్రస్తుతం వరి పంటలో చేయవలసిన సస్యరక్షణ మరియు యాజమాన్య పద్ధతుల గురించి రైతులు చిన్న గ్రూపులలో చర్చించి, చార్ట్ రూపంలో వారి అభిప్రాయాలను, నిర్ణయాన్ని పెద్ద గ్రూపులో వివరించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీనివాసరెడ్డి, గ్రామ వ్యవసాయ అధికారులు లక్ష్మీకాంత్, షైనీ,పొలంబడి రైతులు పాల్గొన్నారు.

# పదవుల కేటాయింపుల్లో నిర్ణయాధికారం

- తెలంగాణ కాంగ్రెస్‌లో ఆమెదే హవా
- పీసీసీ అపధర్మ అధ్యక్షుడిగారేవంత్ రెడ్డి

**టీ మీడీయా, సెప్టెంబర్ 5, హైదరాబాద్ బ్యూరో:**



తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు అవుతుంది. గత పదేళ్ళు అధికారం లేక అష్టకష్టాలు పడ్డ కాంగ్రెస్ కేడర్‌కు అధికారంలోకి రాగానే రెట్టింపు ఉత్సాహం ఇచ్చింది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా జులై 27వ తేదీతో తన పదవీ కాలం ముగిసినప్పటికీ, ఇప్పటివరకు హైకమాండ్ నూతన పీసీసీ అధ్యక్షుడిని నియమించలేదు. సీఎం రేవంత్ రెడ్డి పాలనపై దృష్టి పెట్టి పదేళ్లు అస్తవ్యస్తంగా తయారైన తెలంగాణను గాడిలో పెట్టడానికి తీవ్రంగా కష్టపడుతున్నారు. నిత్యం సచివాలయానికి అందుబాటులో ఉంటూ సహచర మంత్రులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ పాలనపై సీరియస్ గా దృష్టి పెట్టాడు.రేవంత్ రెడ్డి అపధర్మ పీసీసీ అధ్యక్షుడిగా అడపాదడప గాంధీభవన్‌లో పార్టీ కార్యక్రమాలకు హాజరవుతున్నారు. కానీ పూర్తిస్థాయిలో పాలన దృష్టి పెట్టి, పార్టీ కార్యక్రమాలకు సమయం కేటాయించలేకపోవడంతో పార్టీలో కొంత స్తబ్దత నెలకొంది. కేడర్ అయోమయంలో పడింది. ఈ నేపథ్యంలో పార్టీ చేరికలపై పార్టీ వ్యవహారాలపై ఇంచార్జ్ దీపాదాస్ మున్సీ పూర్తిగా పార్టీలో ఇన్వాల్వ్ అయి, గాంధీభవన్ అందుబాటులో ఉంటూ దూకుడుగా వ్యవహరిస్తోంది. మరొక వైపు కష్టపడి పార్టీని అధికారంలోకి తీసుకురా రావడానికి కష్టపడ్డ కార్యకర్తలు పరిస్థితి గందరగోళంగా తయారైంది,ఇంచార్జ్‌గా దీపదాస్ మున్సీ పార్టీ వ్యవహారాల్లో అనుకున్న దాని కంటే ఎక్కువ కలగజేసుకుని కష్టపడ్డ వారిని కాదని కేవలం గాంధీభవన్ చుట్టూ చక్కర్లు కొడుతున్న నేతలకే కార్పొరేషన్ పదవుల్లో ప్రియారిటీ దక్కుతుందని పార్టీ వర్గాల్లో టాక్ వినిపిస్తుంది. సరైన కేడర్‌ను పట్టించుకోకపోవడంతో మొదటి నుంచి కష్టపడ్డ తమ పరిస్థితి ఏంటని ఆ నేతలు పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దగ్గర తమ గోడు వెళ్లబోసుకుంటున్నారని, గాంధీభవన్ వర్గాలలో చర్చ జరుగుతుంది.

## ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం

**టీ మీడియా,సెప్టెంబర్ 5,గోదావరిఖని :**




ప్రైవేట్ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలోఉపాధ్యాయుల సన్మానాలతో అంబరాన్నంటిన సంబరాలు,గురువారం శారద నగర్ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ప్రైవేట్ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పిటీడబ్ల్యూఏ వివిధ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది.సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం ప్రైవేట్ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా కమిటీ అధ్యక్షుడు కేఎస్.నందు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో సీనియర్ డాక్టర్ రామకృష్ణ ప్రసాద్,20వ డివిజన్ కార్పొరేటర్,కమిటీ ప్రధాన సలహాదారులు కన్నూరి సతీష్ కుమార్ ప్రైవేట్ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రామగుండం అధ్యక్షులు కన్నూరి లక్ష్మణరావు, జనరల్ సెక్రెటరీ నారాయణ రావు,వివిధ పాఠశాలలకు సంబంధించిన దాదపు 30 మంది ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమని కి వచ్చినవారు మాట్లాడారు.ప్రైవేట్ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు ప్రభుత్వం తగిన గుర్తింపు ఇవ్వాలని,గుర్తించాలని ఆ దిశగా ప్రతీ ఒక్కరు తమ విలువైన సూచనలు కమిటీకి అందించాలని సూచించారు. కమిటీ ఆధ్వర్యంలో సన్మానించిన ఉపాధ్యాయులలో అశోక్, స్వప్న, శ్రీనివాస్ ,సుచరిత, సంతోషి, తదితర ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులను ,కమిటీ సభ్యులను కూడా సన్మానించడం జరిగింది.

# మెనూ ప్రకారం భోజనం అందించాలి

- జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి

**టీ మీడియా, సెప్టెంబర్ 5, వనపర్తి బ్యూరో :**



మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి అన్నారు. గురువారం ఉదయం పెబ్బేరు మండల కేంద్రంలోని ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థుల చేత ప్రార్థన చేయించి వ్యక్తిగత పరిశుభ్రత పై పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన వేడి భోజనం అందించాలని అన్నారు. వసతి గృహ ఆవరణ పరిసర ప్రాంతాలు వంటగది పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందన్న విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని భోజనానికి ముందు భోజనం తర్వాత సబ్బుతో చేతులు కడుకోవాలని అన్నారు. విద్యార్థులకు జ్వరం లక్షణాలు ఉన్నట్టయితే వెంటనే తగు చర్యలు తీసుకొని దగ్గరలో ఉన్న ప్రాథమిక కేంద్రానికి తరలించి చికిత్స అందించాలని వసతి గృహ సంక్షేమ అధికారి సిబ్బందికి ఆదేశించారు. ప్రతి ఆదివారం వసతి గృహంలో స్వచ్ఛభారత్ నిర్వహించి పరిసరాల పరిశుభ్రత పాటించాలని సిబ్బంది విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి బి.జి అమృత సాగర్, వసతి గృహ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# వరద బాధితులకు భోజనాలు పంపిణీ

**దాతృత్వం చాటుకున్న అక్షయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గంట నాగేశ్వరరావు**

**టీ మీడియా, సెప్టెంబర్ 5 ముదిగొండ**

గత శనివారం నుంచి కురిసిన భారీ వర్షాల వల్ల ఖమ్మంలోని మున్నేరు ఎవరు ఊహించని స్థాయిలో వరద రావటంతో పూర్తిగా ఇళ్లు మునిగి చాలా కుటుంబాలు సర్వం కోల్పోయారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వంతో పాటు చాలా మంది తమ వంతు భాద్యతగా బాధితులకు సహాయసహకారాలు అందిస్తుండగా అందులో భాగంగానే ముదిగొండ మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన అక్రయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గంట నాగేశ్వరరావు అధ్వర్యంలో వారి కుటుంబం సభ్యులతో కలిసి ఖమ్మంలోని వరద బాధితులకు స్వయంగా భోజనాలను తయారు చేసి ఇంటికి ఇంటికి తిరిగి వాళ్లకు భోజనాల ప్యాకెట్లులు, వాటర్ బాటిలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా గంట నాగేశ్వరరావు మాట్లాడుతూ అక్షయ ఫౌండేషన్ ద్వారా చాలా సేవా కార్యక్రమాలను నిర్వహించమని, ఈ వరదల వల్ల అనేక కుటుంబాలు సర్వం కోల్పోయిన్నారని వారు తినటానికి కూడా తిండిలేని సమ యాన్ని గడుపుతున్నారన్నారు. వరదల ఇలాంటి ఏనాడు చూడలేదన్నారు. బాధితులను బాధలు వర్ణించలేవన్నారు. అక్షయ ఫౌండేషన్ అధ్వర్యంలో మా వంతుగా ఇంక అనేక కార్యక్రమాలు చేపడతామన్నారు.

# పొలంలో ల్యాండ్ అయిన హెలికాప్టర్

**టీ మీడియా,సెప్టెంబర్ 5,నల్లగొండ :**



జిల్లాలో ఆకాశంలో చక్కెర్లు కొడుతూ అత్యవసరంగా ల్యాండ్ కావడం కలకలం రేపింది. చిట్యాల మండలం వనిపాకలలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ హెలికాప్టర్ ల్యాండ్ అయింది. దీంతో స్థానికులు ఒక్కసారిగా అయోమయానికి గురయ్యారు. విజయవాడ వరద బాధితుల సహాయక చర్యల కోసం ఏపీ ప్రభుత్వం వారం రోజుల క్రితం జైపూర్ నుంచి కొన్ని ఆర్మీ హెలికాప్టర్లను రంగంలోకి దింపింది. వరదల్లో చిక్కుకొని ఇబ్బంది పడుతున్న విజయవాడ వాసులను రక్షించి వారికి సహాయక చర్యలను అందించిన హెలికాప్టర్లు తిరుగు ప్రయాణమయ్యాయి.జైపూర్ వెళ్తుండగా సాంకేతిక లోపంతో చిట్యాల మండలం వనిపాకలలోని వ్యవసాయ క్షేత్రంలో అత్యవసర ల్యాండ్ అయింది. కాగా, హెలికాప్టర్‌లో ఉన్న పైలట్‌తో సహా మరో ఇద్దరు క్షేమంగా బయటపడ్డారు. ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఆ తర్వాత మరో హెలికాప్టర్‌లో సాంకేతిక సిబ్బంది వచ్చి మరమ్మతులు చేపడుతున్నారు. ఒక్కసారిగా చక్కర్లు కొడుతూ హెలికాప్టర్ ల్యాండ్ కావడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు.

## గురువుల మాట ఉన్నత శిఖరాలకు బాట

**టీ మీడియా.సెప్టెంబర్5, పెద్ద దోర్నాల :**



దోర్నాలలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం. పెద్ద దోర్నాల.విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చిన్న దోర్నాల ప్రధాన ఉపాధ్యాయు డు . శ్రీనివాసులు. మాట్లాడుతూ.ప్రతీ ఒక్కరి జీవితంలో గురువుల మాటే జీవితంలో ఉన్నత శిఖరాలకు బాట వేస్తుందని అందుకు.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకొని "ఉపాధ్యాయ దినోత్సవం" వేడుకలను చిన్న దోర్నాల పాఠశాలలో జరుపుకున్నారు. అనంతరం విద్యార్థులనిద్దేశించి ఆయన మాట్లాడారు.మన దేశం లో తల్లిదండ్రుల తర్వాత అంతటి ఉన్నతమైన స్థాయిని కలిగివున్న వ్యక్తి మనకు విద్యను నేర్పించిన గురువని, గురువులను గౌరవించుకోవాలని, క్రమశిక్షణతో గురువులుచెప్పినట్లు మెలిగితే, ఉన్నత శిఖరాలను అందుకుంటారని, తెలియజేశారు. ఈ కార్యక్రమం లో స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ సుబ్బారావు. వై చైర్మన్ బాలమ్మ, ఉపాధ్యాయులను సెలవులు పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు. విద్యార్థులు పాల్గొన్నారు.

